అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శనివారం 12, ఏప్రిల్ 2025 | సంపుటి :02 | సంచిక :56 | పేజీలు :05

## పరిశీలనలో
# బీఆర్ఎస్ సభ అనుమతి

- వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయం వెల్లడి
- అడిగిన వివరాలు తాజాగా అందినట్లు స్పష్టం

3లో..

పేదలకు సన్న బియ్యం అందించడం
# ప్రజా ప్రభుత్వ ధ్యేయం



- రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ
- రేషన్ కార్డు లబ్ధిదారుని ఇంటికి స్వయంగా వెళ్లి సహపంక్తి భోజనం చేసిన మంత్రి
- మంత్రి రాకతో సంతోషాన్ని వ్యక్తం చేసిన దేశాయిపేట కాలనీవాసులు
- రేషన్ డీలర్లు ప్రభుత్వ లక్ష్యాన్ని విస్మరిస్తే కఠిన చర్యలు

2లో..



## హక్కులు తెలిస్తేనే ప్రశ్నించే తత్వం వస్తుంది..

- రాజ్యాంగంపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు
- రాజ్యాంగంలో ఏముందో తెలియకపోవడం బాధాకరం
- అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

5లో..



# తగ్గేదేలే !

- రాష్ట్ర సరిహద్దులోకి మారిన అందర్ బాహర్ పేకాట
- సిరొంచ సమీపంలోని భద్రాచలం కేంద్రంగా ఓరుగల్లు వాసుల గేమ్
- ఫోర్ వీలర్స్ ద్వారా కాళేశ్వరం మీదుగా గోదావరి దాటుతున్న వైనం
- భూపాలపల్లి జిల్లాలోని ఓ విభాగం పోలీస్ సిబ్బంది హెల్ప్?
- బార్డర్ లోని మహారాష్ట్రలో పేకాటకు సహకరిస్తున్న ఓ దొర
- అడ్డా మారుతుందేమో గాని గేమ్ ఆగదనే రీతిలో పేకాటరాయుళ్ల తీరు

2లో..

### పీడీఎస్ రైస్ మాఫియా బాటలో తెలంగాణ పేకాట రాయుళ్లు



ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రైస్ బిజినెస్ పై తెలంగాణ ప్రభుత్వం ఒక దశలో ఉక్కు పాదం మోపింది. రాష్ట్రంలో పీడీఎస్ రైసును సేకరించి ఇతర రాష్ట్రాలకు అక్రమంగా రవాణా చేసే మాఫియాపై విరుచుకుపడింది. పీడీఎస్ రైస్ నిల్వలపై విస్తృతంగా దాడులు జరిపి కేసులు నమోదు చేసింది. కొన్ని సందర్భాల్లో పీడీ యాక్ట్ ను సైతం ప్రయోగించింది. ఈ నేపథ్యంలో పీడీఎస్ మాఫియా తమ వ్యాపార కేంద్రాన్ని రాష్ట్ర సరిహద్దుకు మార్చింది. తెలంగాణకు పొరుగున ఉన్న మహారాష్ట్రలోని సిరొంచ వద్ద తమ డెన్లను ఏర్పాటు చేసి పీడీఎస్ రైస్ వ్యాపారాన్ని దర్జాగా కొనసాగిస్తుంది. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద మొత్తంలో పీడీఎస్ రైస్ ను సేకరించి భూపాలపల్లి జిల్లా సరిహద్దులో గల సిరొంచ ప్రాంతంలోని తమ డెన్లకు యథేచ్ఛగా తరలిస్తుంది. తాజాగా తెలంగాణలోని పేకాటరాయుళ్లు కూడా పీడీఎస్ రైస్ మాఫియా బాటను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. పోలీసుల నిఘా, ఒత్తిడి పెరగడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పేకాటరాయుళ్లు కొందరు తగ్గేదేలే అనే రీతిలో తమ అందర్ బాహర్ పేకాటను సిరొంచ ప్రాంతానికి చేంజ్ చేసినట్లు తెలిసింది. తమ అడ్డా మారుతుందేమో గాని పేకాట మాత్రం ఆగదని వీరు చాటుతున్నట్లు స్పష్టం అవుతోంది.

—అక్షరదర్బార్, హనుమకొండ




## సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం

- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి అనసూయ సీతక్క
- ఉమ్మ డి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై సమీక్ష

2లో..



## నిర్లక్ష్యంపై
# కొండా సీరియస్

3లో..

- కొందరు అధికారులను మందలించిన మురళి
- ప్రజల నుంచి వినతుల స్వీకరణ

## ఆగని ఆంధ్రుల దోపిడీ

- జోరుగా ఇటుక బట్టీల వ్యాపారం
- నాంచారి మడూరులో మట్టి తరలిస్తున్న లారీని అడ్డుకున్న గ్రామస్తులు

5లో..



అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# తగ్గేదే లే..!

- పీడీఎస్ రైస్ మాఫియా బాటలో తెలంగాణ పేకాట రాయుళ్లు
- రాష్ట్ర సరిహద్దులోకి మారిన అందర్ బాహర్ పేకాట
- సిరొంచ సమీపంలోని భద్రాచలం కేంద్రంగా ఓరుగల్లు వాసుల గేమ్
- ఫోర్ వీలర్స్ ద్వారా కాళేశ్వరం మీదుగా గోదావరి దాటుతున్న వైనం
- భూపాలపల్లి జిల్లాలోని ఓ విభాగం పోలీస్ సిబ్బంది హెల్ప్?
- బార్డర్ లోని మహారాష్ట్రలో పేకాటకు సహకరిస్తున్న ఓ దొర
- అడ్డా మారుతుందేమో గాని గేమ్ ఆగదనే రీతిలో పేకాటరాయుళ్ల తీరు

అక్షరదర్బార్, హనుమకొండ : ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రైస్ బిజినెస్ పై తెలంగాణ ప్రభుత్వం ఒక దశలో ఉక్కు పాదం మోపింది. రాష్ట్రంలో పీడీఎస్ రైసును సేకరించి ఇతర రాష్ట్రాలకు అక్రమంగా రవాణా చేసే మాఫియాపై విరుచుకుపడింది. పీడీఎస్ రైస్ నిల్వలపై విస్తృతంగా దాడులు జరిపి కేసులు నమోదు చేసింది. కొన్ని సందర్భాల్లో పీడీ యాక్ట్ ను సైతం ప్రయోగించింది. ఈ నేపథ్యంలో పీడీఎస్ మాఫియా తమ వ్యాపార కేంద్రాన్ని రాష్ట్ర సరిహద్దుకు మార్చింది. తెలంగాణకు పొరుగున ఉన్న మహారాష్ట్రలోని సిరొంచ వద్ద తమ డెన్లను ఏర్పాటు చేసి పీడీఎస్ రైస్ వ్యాపారాన్ని దర్జాగా కొనసాగిస్తుంది. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద మొత్తంలో పీడీఎస్ రైస్ ను సేకరించి భూపాలపల్లి జిల్లా సరిహద్దులో గల సిరొంచ ప్రాంతంలోని తమ డెన్లకు యధేచ్ఛగా తరలిస్తుంది. తాజాగా తెలంగాణలోని పేకాటరాయుళ్లు కూడా పీడీఎస్ రైస్ మాఫియా బాటను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. పోలీసుల నిఘా, ఒత్తిడి పెరగడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పేకాటరాయుళ్లు కొందరు తగ్గేదేలే అనే రీతిలో తమ అందర్ బాహర్ పేకాటను సిరొంచ ప్రాంతానికి చేంజ్ చేసినట్లు తెలిసింది. తమ అడ్డా మారుతుందేమో గాని పేకాట మాత్రం ఆగదని వీరు చాటుతున్నట్లు స్పష్టం అవుతోంది.

## - అందర్ బాహర్ అడ్డా చేంజ్

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లోని ఏకశిలానగర్ కు చెందిన అడ్తీ వ్యాపారి ఒకరు వరంగల్ జిల్లాలో అందర్ బాహర్ పేకాట నిర్వహిస్తుండటంపై కొద్దిరోజుల క్రితం 'అక్షరదర్బార్' పత్రికలో కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. దీంతో వరంగల్ జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లోనూ అందర్ బాహర్ పేకాటపై పోలీసుల నిఘా పెరిగిన దరిమిలా నిర్వాహకులు పేకాట ఆపడం కాదు అడ్డాను చేంజ్ చేశారు. రాష్ట్రం నుంచి సరిహద్దులోని ఇతర రాష్ట్రానికి మార్చేశారు. తాజాగా భూపాలపల్లి జిల్లా పొరుగున ఉన్న మహారాష్ట్రలోని సిరొంచ ప్రాంతంలో అందర్ బాహర్ ఆటను మొదలుపెట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పేకాట రాయుళ్లు ఫోర్ వీలర్స్ ద్వారా సిరొంచ ప్రాంతానికి చేరుకొని ఎంచక్కా అందర్ బాహర్ ఆడుతున్నట్లు తెలిసింది.

## - కాళేశ్వరం మీదుగా..

రెండు మూడు రోజుల నుంచి సిరొంచ ప్రాంతంలో జరుగుతున్న అందర్ బాహర్ పేకాటకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నిర్వాహకులు పేకాటరాయుళ్లను తరలిస్తున్నట్లు తెలిసింది. శనివారం సిరొంచ సమీపంలోని భద్రాచలం గ్రామం వద్ద జరిగిన అందర్ బాహర్ పేకాటలో జనగామ, వరంగల్, నర్సంపేట ప్రాంతాల నుంచి 12 కార్ల ద్వారా పేకాట రాయుళ్లు పాల్గొన్నట్లు సమాచారం పరకాల, భూపాలపల్లి, మహాదేవపూర్, కాళేశ్వరం మీదుగా గోదావరి దాటి ఈ పేకాటరాయుళ్లు అందర్ బాహర్ ఆటలకు చేరుతున్నట్లు తెలిసింది. సిరొంచ ప్రాంతానికి బయలుదేరిన పేకాటరాయుళ్ల వాహనాలను మార్గమధ్యంలో అడ్డుకోకుండా భూపాలపల్లి జిల్లాలోని ఓ పోలీసు విభాగానికి చెందిన సిబ్బంది కొందరు హెల్ప్ చేస్తున్నట్లు తెలిసింది. సదరు అడ్తీ వ్యాపారి వరంగల్ జిల్లాలో మాదిరిగానే తన సన్నిహితులతో కలిసి సిరొంచ ప్రాంతంలోనూ అందర్ బాహర్ పేకాట జోరుగా నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ పేకాటకు సిరొంచ ప్రాంతంలోని స్థానిక దొర ఒకరు హెల్ప్ చేస్తున్నట్లు ప్రచారంలో ఉంది.



## పేదలకు సన్న బియ్యం అందించడమే ధ్యేయం

- మంత్రి కొండ సురేఖ
- రేషన్ కార్డు లబ్ధిదారుని ఇంటికి స్వయంగా వెళ్లి సహపంక్తి భోజనం చేసిన మంత్రి
- మంత్రి రాకతో సంతోషాన్ని వ్యక్తం చేసిన దేశాయిపేట కాలనీవాసులు

అక్షరదర్బార్, వరంగల్: దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ పునరుద్ఘటించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి 12వ డివిజన్ దేశాయిపేటకు చెందిన పూర్ణచందర్ ఆహ్వానం మేరకు వారి స్వగృహంలో మంత్రి సన్నబియ్యంతో వండిన ఆహారాన్ని వారి కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ బల్దియా కమిషనర్ తో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రి, కుటుంబంలోని మహిళలకు చీరలను బహుమతిగా అందించి ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ సన్నబియ్యం అందించిన ఘనత కేవలం ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలని ముఖ్యమంత్రి గారి కళ అని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేనిఫెస్టోలో సూచించిన విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి వరికి రూ.500 బోనస్ అందించడం జరిగిందని, ఇటీవల కాలంలో రైతులు పెద్ద ఎత్తున వరి పంటను సాగు చేసి అధిక దిగుబడులను సాధించి మైలురాయిని చేరుకున్నారని, గత ప్రభుత్వాలకు భిన్నంగా రైతులు పండించిన సన్న బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని అన్నారు.

# సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం

- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా శాఖ మంత్రి అనసూయ సీతక్క
- ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై సమీక్ష




అక్షరదర్బార్, హనుమకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధి పనులను చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత టెండర్ దారులను బ్లాక్ లిస్టు లో పెట్టాలన్నారు. రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి బేషజాలు లేకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద జిల్లా అయిన వరంగల్ ను అభివృద్ధి చేసుకోవడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. ఎస్సీ డెవలప్మెంట్ కింద ఇచ్చిన సిసి రోడ్లను అధికారులు పూర్తి చేయాలన్నారు. అధికారులు కాంట్రాక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తయ్య విధంగా దృష్టి సారించాలన్నారు. పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వారం రోజుల్లో అన్ని టెండర్లు పూర్తిచేసుకుని పనులను ప్రారంభించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల సంఖ్య తక్కువ ఉన్నచోట్ల సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి అనితా రామచంద్రన్ కు మంత్రి సూచించారు.

ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో కంకర వేసిన రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. జనగామ జిల్లాలో రోడ్లు, ప్రభుత్వ భవనాలు, వంతెన, ఇతర అభివృద్ధి పనులు, సమస్యలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తమ నియోజకవర్గాలలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరంలోని అంగన్వాడి కేంద్రాల్లో సరైన వసతులు లేవని, వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో వరంగల్ మహబూబాబాద్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పంచాయతీరాజ్ ఈఎన్సీ కనక రత్నం, ఆర్ డబ్ల్యూఎస్ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పరిశీలనలో బీఆర్ఎస్ సభ అనుమతి

- వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయం వెల్లడి
- అడిగిన వివరాలు తాజాగా అందినట్లు స్పష్టం




అక్షరదర్బార్, హనుమకొండ: రజతోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27న ఎల్కతుర్తి సమీపంలో భారీ బహిరంగ సభ నిర్వహణ కోసం అనుమతి కోరుతూ బీఆర్ఎస్ అందజేసిన దరఖాస్తు పరిశీలనలో ఉందని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వెల్లడించింది. రజతోత్సవ సభకు సంబంధించి ఈ నెల 27న ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ సభ నిర్వహణకు అనుమతి కోరుతూ నిర్వహకులు గత మార్చి 28న వరంగల్ కమిషనరేట్ పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. అదే రోజు భద్రత ఏర్పాట్లతో పాటు, ట్రాఫిక్ సమస్యలను నివారించటం కోసం సభకు ఎంతమంది హాజరవుతారు, ఏఏ ప్రాంతాలను నుంచి జనం తరలి వస్తారు, ఎన్ని వాహనాలు వస్తాయి, వాహన పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు, సభ జరిగే ప్రాంతం విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను సమర్పించాలని నిర్దిష్టమైన ఫార్మాట్‌ను పోలీసు అధికారులు బీఆర్ఎస్ నాయకులకు అందజేశారని కమిషనరేట్ కార్యాలయం పేర్కొంది. కానీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వరంగల్ పోలీసు శాఖ అడిగిన సమచారాన్ని ఇవ్వకుండా, వరంగల్ సభకు అనుమతి ఇవాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకత్వం ఈ నెల 9న హైకోర్టులో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపింది. అ తర్వాత వరంగల్ పోలీస్ శాఖ కోరిన సమాచారాన్ని బీఆర్ఎస్ నాయకులు ఈ నెల 10న అర్ధరాత్రి 12 గంటలకు (తెల్లవారితే 11వ తేదీ) వరంగల్ కమిషనరేట్ పోలీసులకు అందజేయడం జరిగిందని, ఈ నేపథ్యంలో. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ అనుమతి కోసం చేసుకున్న దరఖాస్తు ప్రస్తుతం పరిశీలనలో ఉందని ప్రకటించింది.

# నిర్లక్ష్యంపై కొండా సీరియస్

- కొందరు అధికారులను మందలించిన మురళి
- ప్రజల నుంచి వినతుల స్వీకరణ



అక్షరదర్బార్, హనుమకొండ: మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు శనివారం హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు రాంనగర్ చేరుకుని తమ సమస్యలను ఆయనకు విన్నవించారు. వారి సమస్యలపై కొండా మురళి సంబంధిత అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కరించారు. సులువుగా పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కొందరు అధికారులను కొండా మందలించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనకాడనని మురళి వారికి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మాట్లాడుతూ ఏసమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చని అన్నారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేనిపక్షంలో తనకు తెలియజేయాలని వారికి సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కొండా మురళి స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని వారికి భరోసానిచ్చారు.

# ఇసుక దందాను అరికట్టడంలో విఫలం

**సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల, టేకుమట్ల మండలాల్లో విచ్చలవిడిగా ఇసుక దందా కొనసాగుతున్నా అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారని సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ విమర్శించాడు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో ఉన్న అన్ని మండలాలకు ఇతర నియోజకవర్గాలకు కూడా ఇక్కడి నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారన్నారు. ప్రజలకు తాగడానికి కూడా నీళ్లు దొరికే పరిస్థితి లేదన్నారు. ఇసుక తరలిస్తున్న వెహికల్స్ కి కాగితాలు ఉండవని డ్రైవర్ కులైసెన్స్ ఉండదు మైనర్ లే బండిని నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# అనాథలకు అన్నదానం



అక్షర దర్బార్, పరకాల : నిరంతరం పేద ప్రజల పట్ల మానవత దృక్పథంతో స్పందించే సామాజిక సేవకుడు అమ్మ అశోక్ శనివారం పరకాల పట్టణ ప్రాంతంలో మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న ముగ్గురికి ఆహార పొట్లలు అందించి తన సేవా గుణాన్ని మరోమారు చాటుకున్నారు. ఈ సందర్భంగా అమ్మ అశోక్ మాట్లాడుతూ మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న వారిని ప్రజలు చిదరించుకోవద్దని వారికి తోచిన సహాయం చేస్తూ ఆదరించాలని కోరారు.




# రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర

**పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్**

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం 15, 21, 22 వ వార్డులలో శనివారం జరిగింది. కార్యక్రమానికి పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ రామ్మూర్తి, చిన్నాల గోనాథ్, ఎండి రంజాన్ అలీ, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, చందుపట్ల రాఘవరెడ్డి, దుబాస్ వెంకటస్వామి, పసుల రమేష్, మడికొండ సంపత్, పంచగిరి జయమ్మ , మార్కర్ రఘుపతి, ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంపై మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**బీజేపీ నాయకుడు కుక్కల విజయ్ కుమార్**



అక్షర దర్బార్, పరకాల : సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని మాట్లాడిన తెలంగాణ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వ్యాఖ్యలు వెనుక్కి తీసుకోవాలని పరకాల పట్టణ బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక లబ్ధిదారుడికి ఐదు కిలోల బియ్యం ఇస్తుందని దానికి ఒక కిలో బియ్యం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వస్తుందని పేర్కొన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర మంత్రిగా ఉండి కేంద్రంపై విమర్శలు చేస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**దామెర బీజేపీ అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్**



అక్షర దర్బార్, పరకాల : దామెర మండల కేంద్రంలో నిర్వహించే అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని దామెర మండలం బిజెపి అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగన్ని నిర్మించి ప్రతి ఒక్కరికి సమానత్వ హక్కులను కల్పించారని అన్నారు. మండలంలో బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. బీజేపీ పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




# అబద్దాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కింది

**బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**

అక్షర దర్బార్, పరకాల : బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో అనే కార్యక్రమంలో భాగంగా పరకాల పట్టణంలో ఆ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళి ప్రసాద్ రావు పాల్గొని మాట్లాడారు. బీజేపీ సంస్థాపన దినోత్సవంలో భాగంగా గావ్ చలో అనే కార్యక్రమాన్ని బీజేపీ కార్యక్రమాలు ప్రజలందరి దగ్గరికి వెళ్లేందుకు పార్టీ ఆదేశించిందని అన్నారు. ఈ నెల 13వ తారీకు నుండి 26 వరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆర్పీ జయంత్ లాల్, బెజ్జంకి పూర్ణ చారి, ఎర్రం రామన్న, మార్త రాజభద్రయ్య, మేకల రాజవీరు, మార్త బిక్షపతి, తిరుపతిరెడ్డి, కుక్కల విజయ్ కుమార్, సంఘ పురుషోత్తం, శారద, ఆర్ పి సంగీత, కనుగుల గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఎంపీడీవో మృతి

**- వచ్చే నెలలో రిటైర్మెంట్**

అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్ : మొగుళ్లపల్లి ఎంపీడీవో మహ్మద్ హుస్సేన్ శనివారం గుండెపోటుతో మృతి చెందారు. పరకాల పట్టణ కేంద్రానికి చెందిన మహ్మద్ హుస్సేన్ చిట్యాల ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్టుగా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తూనే గతేడాది మొగుళ్ళపల్లి ఎంపీడీవోగా ప్రమోషన్ పై వచ్చారు. గత రెండు మూడు రోజులుగా అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్లారు ఈ క్రమంలో శుక్రవారం అస్తవస్థకు గురైన హుస్సేన్ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ బయలుదేరగా మార్గమధ్యంలో గుండెపోటుతో ఎంపీడీవో మృతి చెందినట్లుతెలిసింది. ఎంపీడీవో హుస్సేన్ మృతితో పలువురు ఉద్యోగులు సంతాపం తెలిపారు. ఎంపీడీవో హుస్సేన్ వచ్చేనెల మేలో రిటైర్మెంట్ కానున్నట్లు తెలిసింది.

శనివారం
12.04.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



## నూతన వధూవరులకు ఆశీర్వాదాలు

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో జరిగిన నల్లగొండ కిరణ్ – సౌజన్య వివాహ రిసెప్షన్ కి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి బ్లాక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులని ఆశీర్వదించారు. కార్యక్రమంలో నల్లబెల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, కత్తి కిరణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు రొట్టె రమేష్,మండల బీసీ సెల్ అధ్యక్షులు పెండ్యాల సాంబయ్య,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ ,నారాయణతాండ గ్రామ అధ్యక్షులు మాలోతు వెంకన్న, మండల నాయకులు బండారి ప్రకాష్,అజ్మీర వంశీ ,నాచినపల్లి గ్రామ యూత్ అధ్యక్షులు ఇజ్జగిరి నరేష్ మరియు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కొలిపాక భాస్కర్,సీనియర్ నాయకులు సౌడారపు బాలయ్య, బైరి నిరంజన్, పొద్దెల సాంబయ్య, కొలిపాక భాస్కర్, దండు రాజేందర్, సౌడరపు రవి, బొంతు రఘు తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్సై శ్రావణ్ కుమార్

అక్షర దర్బార్, చిట్యాల : ఈనెల 26న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళా కార్యక్రమాన్ని యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్ కోరారు. శనివారం చిట్యాల మండలం గోపాలపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నీలం కుమారస్వామి ఆధ్వర్యంలో జాబ్ మేళాకు రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి ఎస్సై శ్రావణ్ కుమార్ హాజరై మాట్లాడారు. మెగా జాబ్ మేళా యువత జీవితాల్లో వెలుగు నింపుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామం నుండి 70 మంది యువతి యువకులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, పంచాయతి కార్యదర్శి రమాదేవి ఎ ఎస్ ఐ సమ్మిరెడ్డి అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, జ్యోతి, నీలవర్ణ ఆశ వర్కర్స్ మహిళా సమైక్య CA కోడూరు ఓంకార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోవిందుల భద్రయ్య హెడ్ కానిస్టేబుల్ యాకయ్య పిసి నాగరాజ్ యూత్ నాయకులు పనస రాకేష్, సునీల్ కుంచాల, కత్తి మహేష్ శ్రీకాంత్ మూల నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఆహార భద్రతే ధ్యేయం


- ఎమ్మెల్యే జీఎస్సార్
- ఎస్సీ కాలనీలో మారపెల్లి సమ్మయ్య ఇంట్లో సహఫంక్తి భోజనం

అక్షర దర్బార్, శాయంపేట : పేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజవర్గం శాయంపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మారపెల్లి సమ్మయ్య ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నేలపై కూర్చుని భోజనం చేశారు. సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని ఎమ్మెల్యే అన్నారు.స్వయంగా సన్నబియ్యం లబ్దిదారుడి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. భోజన అనంతరం ఎమ్మెల్యే సమ్మయ్య కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. అంతకుముందు శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. సురేఖ మండల సమాఖ్య శాయంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 842 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.1,59,60,000 విలువ కలిగిన జంబో చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్ నాయకులు పాల్గొన్నారు



## వైభవంగా హనుమాన్ శోభయాత్ర

అక్షర దర్బార్, పరకాల : విశ్వహిందూ పరిషత్ పరకాల శాఖ ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర పరకాల పట్టణంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర ఆలయం నుండి ప్రారంభమై వీధుల గుండా శోభ యాత్ర చేసి తిరిగి శ్రీ కుంకుమేశ్వర ఆలయం వరకు నిర్వహించడం జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి గండ్ర శ్రీనివాస్ రెడ్డికి తెలిపారు. ఈ ర్యాలీలో విశ్వహిందూ పరిషత్ తో పాటు బజరంగ్ దళ్, పరకాల పట్టణ ప్రజలు , హనుమాన్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ ఐదో రాష్ట మహాసభలను విజయవంతం చేయాలి

### జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదో మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ అన్నారు. ఖమ్మంలో ఈనెల 25,26,27 తేదీల్లో మూడు రోజులపాటు మహాసభలు జరగనున్నాయని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ, అజయ్ కుమార్, ప్రణయ్, విజయ్, బంటి పాల్గొన్నారు.




## బడిబాటతో పిల్లలకు మంచి భవిష్యత్

### చిట్యాల ఎంఈవో రఘుపతి

అక్షర దర్బార్, చిట్యాల : ఎంతో మెరుగైన విద్యను అందించి అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఆటపాటల విద్యను బోధించేందుకు ఉపకరించే బడిబాట కార్యక్రమం పిల్లల బతుకు బాగు చేస్తున్నదని మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి అన్నారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలో చేపట్టిన ఇంటింటికి బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీ కోడెపాక రఘుపతి తో పాటు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, కూచన పెల్లి శ్రీనివాస్, బు ర్ర సదయ్య పాల్గొని ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పాఠశాలకు వచ్చే విధంగా ప్రోత్సహించారు.



## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

అక్షర దర్బార్, చిట్యాల : బీజేపీ 45వఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం ఆ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చలోలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలో ఉన్నటువంటి మన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశం ఈరోజు ప్రపంచంలో అగ్రగామిగా ఉందంటే అది అంబేద్కర్ ద్వారానే సాధ్యమైందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గ జనల రవీందర్ చింతల రాజేందర్ కేంసారపు ప్రభాకర్ గుండ మణికుమార్ ర్యాకం శ్రావణ్ కలవచర్ల కిషోర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు బైక్‌లిస్తే చర్యలే

## చిట్యాల సీఐ దగ్గు మల్లేష్



అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్: తల్లిదండ్రులు ప్రేమతోనే, గారాబంతోనే బాలలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వకూడదు. 18 సంవత్సరాలు వచ్చే వరకు ఆగాలి. లైసెన్సులు వచ్చిన తరవాతనే వారికి వాహనాలను అప్పగించాలని చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ యాదవ్ అన్నారు. ఆయన శనివారం 'అక్షర దర్బార్'తో మాట్లాడారు. మైనర్ లకు వాహనాలు ఇవ్వడం ద్వారా ప్రమా దాలు జరగడంతో పాటు ఎన్నో కుటుంబాలు రోడ్డుపై పడే అవకాశం లేకపోలేదన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల సర్కిల్ పరిధిలో బాలలు వాహ నాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడుతున్న సంఘటనలు రోజురోజుకు పెరుగుతు న్నాయి. తల్లిదండ్రులకు పలుమార్లు కౌన్సె లింగ్ ఇస్తున్నా మళ్లీ రోడ్లపై బాలలు వాహనాలు నడుపుతూనే ఉన్నారు. కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం అమలు చేస్తే వాహనాలు ఇచ్చిన వారికి భారీ శిక్షలు తప్పవు. ఇప్పటికే పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు ముగి యడంతో సెలవులు వచ్చేశాయి. చిట్యాల సర్కిల్ లోని మండలాల పరిధిలో బాలలు వాహనాలు నడపడం పెరిగింది. ద్విచక్ర వాహనం లేనిది బయటకు వెళ్లడం లేదు. ఉపాధ్యాయులు, బ్యాంకు ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే వారు ఇంటి నుంచి కార్యాలయాలకు లేదా ప్రయాణ ప్రాంగణా లకు వెళ్లే సమయాల్లో బాలలను వాహనాల ద్వారా డ్రాప్ చేయమని అంటున్నారు ఇది చాలా తప్పు ఇలాంటి సంఘటనలు పిల్లలకు అలవాటు చేయకూడదు, కేంద్ర ప్రభుత్వం కొత్త మోటారు వెహికల్ చట్టాన్ని తీసు కొచ్చింది. ఈ చట్టం ప్రస్తుతం తెలంగాణలో అమలు కావడం లేదు. త్వరలో రాష్ట్రంలో అమలయ్యే అవకా శాలు ఉన్నాయి. ఒకవేళ ఈ చట్టం ఇక్కడ అమలైతే బాలలకు వాహనం ఇచ్చిన తండ్రి లేదా సంబంధితుడికి రూ.25 వేల జరిమానా పడే అవకాశం ఉంది. సంబంధిత వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను రద్దు చేస్తారు. ప్రస్తుతానికి బాలలకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రు లకు రూ. వెయ్యి జరిమానా విధించి కౌన్సెలింగ్ ఇస్తున్నా మనీ చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ యాదవ్ తెలిపారు,



# డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ

- వైద్య అధికారులతో వివిధ కార్యక్రమాలపై రవీంద్రనాయక్ సమీక్ష

అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్: భూపాలపల్లి జిల్లా రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. హాస్పిటల్ మెయింటెనెన్స్, పరిశు భ్రతను చూసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం భూపా లపల్లి డీఎంఅండ్ హెచ్ ఓ ఆఫీస్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పిఓలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మాతా శిశు సంరక్షణ సేవలు, వ్యాధినిరో ధక టీకాలు, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్,, లెప్రసీ, టీబి తదితర ప్రోగ్రాంల గురించి రివ్యూ నిర్వహించారు. గోదావరి పుష్కరాల యొక్క యాక్షన్ ప్లాన్ అడిగి తెలు సుకున్నారు. డీఎంహెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ సరస్వతి పుష్కరాల యాక్షన్ ప్లాన్ వివరించారు. ఈ సమావేశంలో వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశి వరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, వీవోలు డాక్టర్ శ్రీదేవి, ప్రమోద్ కుమార్, సందీప్, ఎంవోలు సపోర్టింగ్ స్టాఫ్, మల్లయ్య, డెమో శ్రీదేవి, ఇన్చార్జి డిపిహెచ్ఎంఒ శౌరిల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఇటుక బట్టీల వ్యాపారం

- నాంచారి మడూరులో మట్టి తరలిస్తున్న లారీని అడ్డుకున్న గ్రామస్తులు



అక్షర దర్బార్, తొర్రూరు: తెలంగాణ రాష్ట్రంలోని వనరు లను ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఇటుక బట్టీల వ్యాపార స్తులు నల్లరేగడి మట్టిని అక్రమంగా తరలించి ఇటుక బట్టీలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. తొర్రూరు డివిజన్ లోని పలు గ్రామాల చెరువులో నల్లరేగడి మట్టిని తరలించి చత్తీస్గఢ్ ప్రాంతానికి చెందిన కూలీలను తెచ్చి ఇక్కడ వనరులైన నల్లరేగడి మట్టి మరియు కలప చెట్లను నరికి ఇటుకలను కాల్చడానికి ఉపయోగిస్తున్నారు. తొర్రూరు మండలంలోని నాంచారి మడూర్, వెలికట్టే, గుర్తూరు, ఫత్తేపురం, మడిపల్లి, వెంకటాపురం, నెల్లికు దురు మండలంలోని కాచికల్లు రామన్నగూడెం, తదితర గ్రామాలలోని నల్లరేగడి మట్టిని అక్రమంగా తరలించి గ్రామస్తులు ప్రమేయం లేకుండా ఇరిగేషన్ అధికారుల పర్మిషన్ లేకుండా రెవెన్యూ అధికారుల అండదండలతో చెరువుల్లోని రేగడి మట్టిని తరలించి రైతులకు సారవంత మైన నల్లరేగడి మట్టి దొరకకుండా చేస్తున్నారు. ఈ రేగడి మట్టిని తరలించకుండా ఉండేందుకు గ్రామంలోని రైతులు నడుం బిగించి మండలంలోని నాంచారి మడూర్ గ్రామంలో చెరువులోని మట్టి అక్రమంగా తర లింపును అడ్డుకున్నారు. గ్రామస్తుల ప్రమేయం లేకుండా ఇరిగేషన్ అధికారుల అనుమతులు లేకుండా చెరువు లోని రేగడి మట్టిని తరలించేందుకు అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నాలుగు లారీలు, జేసీబీని అడ్డుకున్నారు. ఇటుక బట్టీల అనుమతులు రద్దుచేసి రైతులకు న్యాయం చేయాలని రైతులు ధర్నా నిర్వహిం చారు. విషయం తెలుసుకున్న అధికారులు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# హక్కులు తెలిస్తేనే ప్రశ్నించే తత్వం

- రాజ్యాంగంపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు
- రాజ్యాంగంలో ఏముందో తెలియకపోవడం బాధాకరం
- మనువాద సిద్ధాంతాలను అమలు చేస్తున్న బీజేపీ
- అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస పార్టీ
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



రాజ్యాంగ స్తూపాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పుట్టమధు

అక్షర దర్బార్, కాటారం :డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రజలకు తెలిస్తేనే ప్రశ్నించే తత్వం వస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ స్తూపాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం, హక్కుల గురించి అవగాహన లేకుంటే ధైర్యం ఉండద న్నారు. ఈ క్రమంలోనే రాజ్యాంగంలోని విషయాలు ప్రజలకు తెలిస్తే మనల్ని ప్రశ్నిస్తారనే కుట్రలు దాగి ఉన్నా యన్నారు.

బీజేపీ నేత అమిత్‌షా పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి అవమానకరంగా మాట్లాడారని, ఇంతకంటే దురదృష్టకరం ఏముంటుందన్నారు. దేశంలోని ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని, సమానంగా జీవించాలని రాజ్యాంగంలో పొందుపర్చి ఉందన్నారు. ఆర్థికంగా విద్యా పరంగా పేదరికరంగాల్లో 50అంశాల్లో మనం వెనుకబడి పోయామని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఈ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అనేక ఏండ్లు పరిపా లన చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అనేక అబద్ధాలు ఆడుతుందన్నారు. ఆనాడు గరీబ్ హాటావో అనే నినాదంతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పాలనలో పేదరికం పోయిందా అని ఆయన ప్రశ్నించారు.

## ఆ రెండు పార్టీలతోనే రాజ్యాంగానికి అవమానం

### పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే, మంథని

రాజ్యాంగానికి తూట్లు పొడిచింది కాంగ్రెస్ పార్టీ అయితే అవమానపర్చింది బీజేపీ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం కాటారం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ స్తూపాన్ని ఆవిష్కరిం చిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు అవమానపర్చిన రెండు పార్టీలు ఈనాడు రాజ్యాంగం బుక్కు పట్టుకోకుండా అంబేద్కర్ పేరు ఎత్తకుండా ఉండలేకపోతున్నారని అన్నారు. ఈనాడు బీజేపీ పార్టీ అంబేద్కర్ జయంతి అభియాన్ అనే కార్యక్ర మాన్ని చేపట్టితే సంవిధాన్ బచావ్ అంటూ రాహుల్ గాంధీ యాత్రను చేపట్టారని ఆయన తెలిపారు. మోసం చేసినోళ్లే మళ్లీ మోసం చేయాలని రాజ్యాంగం పట్టుకుని తిరుగుతాం డ్లని, రాష్ట్రానికి వచ్చిన రాహుల్ గాంధీ తాము ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహిళలకు రూ.2500 నగదును అకౌంట్‌లో జమ చేశామని చెప్పారని, కానీ ఏ ఆడబిడ్డ ఖాతాలో రూపాయి జమకాలేదన్నారు రాహుల్ గాంధీ పిలుపుని చ్చిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్ర మంలో ఎక్కడా మంథని ఎమ్మెల్యే కనబడటం లేదని, అభి మానులు ఇచ్చిన అంబేద్కర్ చిత్రపటాన్ని బలవంతంగా పట్టుకుంటున్నారని ఆయన అన్నారు. 40ఏండ్లు ఒక్క కుటుంబానికి అధికారం ఇచ్చిన ప్రజలకు ఏం చేశామనే ఆలోచన చేయడం లేదని, ఏం చేసిండ్లో ఎమ్మెల్యే చెప్పడం లేదని ఆయన అన్నారు. మహనీయుల మాసం సందర్భంగా దీక్ష చేపట్టిన ప్రతి ఒక్కరు గడపగడపకు వెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915